ఆదిలాబాద్-మంచిర్యాల

దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 19 జూన్ 2024 , పేజీలు 06





చిన్నారి సహస్ర కుటుంబాన్ని

## అన్ని విధాలుగా ఆదుకుంటాం

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూన్ సూర్య మేజర్ న్యూస్**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఈ నెల 14న 6 సంవత్సరాల చిన్నారిపై జరిగిన హత్యాచార ఘటనలో మృతి చెందిన సహస్ర కుటుంబానికి అండగా ఉంటూ ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో చిన్నారి తల్లిదండ్రులు ఎల్కరి సాలక్క-మహేష్‌కు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, సిర్పూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోనప్పతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత సహస్ర కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రభుత్వం తరపున ఇల్లు నిర్మించి ఇస్తామని, బాధిత సహస్ర తల్లి ఇంటర్మీడియట్ చదివినందున నిబంధనల ప్రకారం ఒప్పంద ఉద్యోగిగా అవకాశం కల్పించేందుకు చర్యలు



తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం పిల్లలు,మహిళల సంక్షేమం,రక్షణ దిశగా పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. రాష్ట్ర,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమం,గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి తన సరి అనసూయ (సీతక్క),రాష్ట్ర ఐ.టి.శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు ఈ ఘటనపై స్పందిస్తూ పెద్దపల్లిలోని స్థానిక శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 2లక్షల50 వేల రూపాయల చెక్‌ను అందజేశారని తెలిపారు. ఇలాంటి బాధాకరమైన ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు, సంబంధిత రక్షణ శాఖలను మరింత పటిష్టం చేస్తూ ప్రజారక్షణ కొరకు పకడ్బందీగా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దహెగాం మండల తహసిల్దార్ కవిత, సంబంధిత అధికారులు ఉన్నారు.

ఈ నెల 19 నుండి జూలై 3వ తేదీ వరకు

# జిల్లాలో సికిల్ సెల్ నిర్మూలన పక్షోత్సవాలు

❖ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,జూన్18, సూర్య మేజర్ న్యూస్ :**

సికిల్ సెల్ నిర్మూలనలో భాగంగా ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 19 నుండి జూలై 3వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాఃఎం ఎస్. అనితతో కలిసి సికిల్ సెల్ నిర్మూలన పక్షోత్సవాల సంబంధిత గోడప్రతులు, కరపత్రాలు, బ్యానర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి జూలై 3వ తేదీ వరకు నిర్వహించనున్న సికిల్ సెల్ నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో గోడప్రతులు, కరపత్రాలు, బ్యానర్లను జిల్లాలో 149 ఉప కేంద్రాలు, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలకు పంపించి ఆశ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. “జీవితాలను చక్కదిద్దుకుందాం... సికిల్ సెల్ను ఓడిద్దాం... కలిసి కట్టుగా నయం చేసుకుందాం..” అనే నినాదంతో సికిల్ సెల్ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రత్యేక ప్రచార శిబిరాలలో పరీక్ష సౌకర్యాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. సికిల్ సెల్ వ్యాధి జన్యు పరంగా సంక్రమిస్తుందని,




లక్షణాలలో ఎర్ర రక్తకణాలు తమ రూపాన్ని కోల్పోవడం జరుగుతుందని, దీనితో రక్తనాళాలలో రక్తం ప్రవహించడంలో ఇబ్బందులు ఏర్పడుతాయని, ఫలితంగా చచ్చుపడిపోవడం, ఎముకలు బలహీనం అవుతాయని, ఇతర అనేక వ్యాధులకు కారణమవుతాయని అన్నారు. ఈ వ్యాధిని తొలిదశలోనే గుర్తించడంతో అసాధారణ స్థితి నుండి సాధారణ స్థితికి మార్చవచ్చని, శిశువులు, బాల్యదశలో ఉన్న వారికి ఈ వ్యాధి ప్రమాదకరమని,మోచేతులు,మోకాళ్ళపై తీవ్ర నొప్పులు ఏర్పడతాయని,మూత్రపిండాలు, ఊపిరితిత్తులు,గుండెజబ్బులు రావచ్చని తెలిపారు. సికిల్ సెల్ నిరోధించడానికి వివాహానికి ముందు ఆడ, మగ తప్పనిసరిగా రక్తపరీక్షలు చేయించుకోవాలని, భావితరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా.ఫయాజ్,డా. నీరజ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఓ. ప్రశాంతి, సబ్-యూనిట్ అధికారులు నాందేవ్,సత్యనారాయణ, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- వంటగదుల్లో పరిశుభ్రత పాటించాలి

- జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,జూన్ 18,సూర్య మేజర్ న్యూస్ :**





వివరాలు 2లో

ఆదివాసి గ్రామాలకు

## తప్పని తిప్పలు



వివరాలు 2లో

సూర్య
బుధవారం 19 జూన్ 2024

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- వంటగదుల్లో పరిశుభ్రత పాటించాలి

- జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాదు,జూన్18,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా పాలనాధికారి రాజర్షి షా మంగళవారం నేరడిగొండ మండలం కోర్టికల్ (బి) మండల ప్రాథమిక పాఠశాల, నేరడిగొండ జడ్పిఎస్ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నేరడిగొండలోని జడ్పిఎస్ఎస్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి, రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఆన్నారు. సరుకులు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుదినుసులు, తదితర తడి లేకుండా శుభ్రమైన చోట భద్రపరచాలని, వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి ఆన్నారు.విద్యాబోధన విద్యార్థుల ప్రగతి పై దృష్టి కేంద్రీకరించి ప్రతీ నెల మూడవ శనివారం పిటిఎం కార్యక్రమాన్ని నిర్వహించాలని, పేరెంట్స్,టీచర్ సమావేశాలలో విద్యార్థుల విద్యా మానసిక సామర్థ్యాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని,పరిసరాలు,టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆన్నారు.కోరిటికల్ బి,నేరడిగొండ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, బోర్,త్రి ఫేస్ విద్యుత్ కనెక్షన్, టాయిలెట్స్ , పాఠశాల గదులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

### విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు.

విద్యార్థుల మెజర్మెంట్ ( కొలతల) ప్రకారం యూనిఫాం కుట్టాలని, ఈ సందర్భంగా కొరిటికల్ బి మండల ప్రాథమిక పాఠశాల లో ఏకరూప దుస్తుల పంపిణీలో కొలతల ప్రకారం యూనిఫాం కుట్టనందున అసహనం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయురాలు అనితని విద్యార్థులకు ఏం బోధిస్తున్నారు, పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా,తదితర వివరాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించడం జరిగిందని,ఎక్కువ సంఖ్యలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చెర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వందశాతం అడ్మిషన్లు జరగాలని తెలిపారు.అలాగే పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు.విద్యార్థులతో మట్లాడుతూ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది, కోడి గ్రుడ్లు వారానికి ఎన్నిసార్లు ఇస్తున్నారు, టీచర్లు పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పద్మా, తహసిల్దార్ సంతోష్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారి, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్, సీడీపీఓ, ఎంపిఓ. తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలి

**కడెం,జూన్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ లో ఓం విశ్వకర్మ టీవీ ఎండీ కొండాజి నరసింహ చారి చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా మంగళవారం కడెం మండల స్వర్ణకార సంఘం నాయకులు సంఘీభావ దీక్ష చేపట్టి నినాదాలు చేశారు. స్వర్ణకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎనుగుర్తి సదానందం,కుదురుపాక బ్రహ్మాచారి పలువురు స్వర్ణకారులు పాల్గొన్నారు.



# మంచి ఉద్యోగిని కోల్పోయాం

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్

**మంచిర్యాల,జూన్18,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో సెర్ప్ (డి.ఆర్.డి.ఎ. )లో అడ్మిన్



అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న అర్ర రాజలింగు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మంచి ఉద్యోగిని కోల్పోయామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయంలో అర్ర రాజలింగు చిత్రపటానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ రాజలింగు అందరితో మమేకమై విధులు చురుకుగా నిర్వర్తించేవారని, కార్యాలయంలో మంచి ఉద్యోగిని కోల్పోయామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

నానో యూరియా ప్లస్,నానో డిఏపి లపై

# రైతులకు అవగాహన



**కడెం,జూన్ 18, సూర్య మేజర్ న్యూస్:**

నానో యూరియా ప్లస్,నానో డిఏపి పట్ల రైతులకు తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని జిల్ల వ్యవసాయశాఖ అధికారి



అంజిప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్ లో ఇఫ్కో వారి ఆద్వర్యంలో జిల్ల పిఏసిఎస్ సిఈఓ లు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇఫ్కో నానో యూరియా ప్లస్,నానో డిఏపి వాడకం పట్ల రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని అవగాహన కల్పించారు. రైతులు నానో యూరియా ప్లస్, నానో డిఏపి వాడితే కలిగే లాభాలు పట్ల వివరించారు. ఇఫ్కో రైతులకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల డిసిఓ మోహన్,మార్క్ఫెడ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి,ఇఫ్కో తెలంగాణ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృప శంకర్,ఇఫ్కో నిర్మల్, అదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాల ఫీల్డ్ ఆఫీసర్ బాలవికస్,మంచిర్యాల ఫిల్డ్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి గ్రామాలకు

# తప్పని తిప్పలు

**తలమడుగు,జూన్18,సూర్య మేజర్ న్యూస్ :**





వర్షాకాలం ప్రారంభం దశలోనే కురిసిన రెండు వర్షాలకి తప్పని తిప్పలు. మండలంలోని డోర్లి శివార్లో గల రైల్వే గేట్ దగ్గర అండర్ బిట్స్ కట్టించారు కానీ అది పూర్తిస్థాయిలో కాకపోవడంతో ఆ అండర్ బ్రిడ్జి కింద నుంచి వెళ్లే ఆదివాసి గిరిజన గ్రామాలు దాదాపు 15 కు పైగా ఉంటాయి కొద్దిపాటి వర్షానికే ప్రయాణికులకు రైతులకు ఇబ్బందులు కలిగిస్తోంది టూవీలర్లు అక్కడి నుండి పోవాలంటేనే ప్రజలు భయాందోళన చెందుతున్నారు జారుడు బండపై వెళ్లినట్టుగా ప్రజలు అండర్ బ్రిడ్జి నుంచి వెళ్తే అలా ఉందంటూ ఎద్దేవ పలుకుతున్నారు. బండ్లు జారడం వల్ల ప్రజల ప్రాణాలపైకి వస్తుందని దీనికి బాధ్యులు ఎవరంటూ హెచ్చరిస్తున్నారు. రైతుల ఎడ్ల బండి (కసులం) సైతం అప్పుడుకలు చిక్కుకొని రైతులను కష్టపెడుతుంది. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఇటు డోర్లీ ఒక దిక్కు ఝరి మరో దిక్కు కప్పర్దేవి రూట్లో నుంచి వర్షపు నీళ్లన్నీ అండర్ బ్రిడ్జ్ లోకి రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఆర్టీసీ బస్సు సైతం రాత్రి వెళ్ళేది అందులో టైరు ఇరుక్కోవడం వల్ల దాదాపు మూడు గంటల పాటు వెళ్లకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఎలాగోలా బస్సుని బయటకు తీయడం జరిగింది అంతేకాదు అదిలాబాద్ నుంచి 10 గంటలకు లాస్ట్ బస్సు కొసాయి గ్రామానికి వెళ్లే బస్సు కూడా అండర్ బ్రిడ్జిలో నీళ్లతో బురద మట్టి వల్ల టైర్లు ఇరుక్కుపోతాయని భయంతో అక్కడికే లాస్ట్ స్టాప్ చేసేసారు. దీని గురించి రైల్వే అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వర త్వరగా పనులు పూర్తిచేసి ఇలాంటి ఇబ్బందులు మరోసారి తలెత్తకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### సగం సగం రోడ్డుతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

సాంక్షన్ అయినా కప్పర్దేవి గ్రామానికి వెళ్లాలంటే తిప్పలు తప్పడం లేదు సంవత్సరాలు గడుస్తున్న ఆ రోడ్డు అర్థవంతంగానే మిగిలిపోయింది కాంట్రాక్టర్ ఇక్కడ కొంచెం అక్కడ కొంచెం చేస్తూ మధ్యలో బీటీ రోడ్డు ఆపడం వల్ల ఆ గ్రామానికి వెళ్లే ప్రజలు సోమవారం కురిసిన వర్షానికి ఎక్కడపడితే అక్కడ నీళ్లు ఆగడం వల్ల ఇబ్బందులు పడుతూ వాళ్ళ గ్రామాలకు సోమవారం కురిసిన వర్షానికి ఎక్కడపడితే అక్కడ నీళ్లు ఆగడం వల్ల ఇబ్బందులు పడుతూ వాళ్ళ గ్రామాలకు చేరుకున్నారు మధ్యలో ఈ రోడ్డు వెయ్యకపోవడం వల్ల అటు దిక్కు ఉన్న ఆదివాసి గ్రామాలు రాకపోకలు ఆగిపోయి మండల పనుల కోసం గాని ఏదైనా జిల్లాలో ఉన్న పనుల కోసం గాని వాళ్ళు వెళ్లాలంటే మరో 5 కిలోమీటర్లు రౌండ్ తిరుగుతూ వేరే గ్రామాల నుంచి తలమడుగు అదిలాబాద్ చేరుకుంటున్నారు. ఇప్పటికైనా ఆదివాసి గిరిజన ప్రజల కష్టాలు అధికారులు తీరుస్తారో లేదో చూడాల్సిందే.



**కుమ్రం జ్ఞానేశ్వర్ ఆదివాసి నాయకులు.**

మా ఆదివాసి గ్రామాలకు చేరుకోవాలంటే వర్షపు నీళ్లతో బురదలో పండ్లు ఆటోలు బురదలో చిక్కుకొని ఇబ్బందులు పడుతూ లేస్తూ వెళ్తున్నాం ఇప్పుడే ఇలా ఉంటే ముందు ముందు కురిసే భారీ వర్షాలకు ఇంకెలాగా ఉంటుందో మా గ్రామాలకు మేము వెళ్లాలంటే ఎలా వెళ్లాలో అని అని అర్థం కావడం లేదు ఆదివాసి గ్రామాలు అంటే అధికారులకు ఎందుకు ఇంత చిన్నచూపు రోడ్లు మధ్య మధ్యలోనే వేస్తున్నారు అండర్ బ్రిడ్జిలు మధ్య రోడ్లు మధ్య మధ్యలోనే వేస్తున్నారు అండర్ బ్రిడ్జిలు సంవత్సరం గడుస్తున్న పూర్తి కావడం లేదు అధికారులు పట్టించుకోని ఈ పనులు పూర్తి చేయాలని లేనియెడల ఆదివాసి ప్రజలు మండిపడే రోజు వస్తుందని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో

# ప్రసవాలపై ప్రత్యేక చర్యలు

**- జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్. అనిత**

**మంచిర్యాల,18 జూన్ ,సూర్య మేజర్ న్యూస్**

గర్భిణులు ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా।। ఎస్. అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న బెల్లంపల్లికి చెందిన ఇప్ప గంగకు జిల్లా కేంద్రంలోని మాతా-శిశు కేంద్రంలో అవసరమైన పరీక్షలు నిర్వహించి సిజేరియన్ ద్వారా ప్రసవం చేయడం జరిగిందని, 6 రోజుల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉందని తెలిపారు. గర్భిణులు పాటించవలసిన ఆరోగ్య జాగ్రత్తలలో భాగంగా ప్రతి రోజు కొంతసేపు నడిచి నవజాత శిశు కేంద్రంలోని తన బిడ్డకు తల్లిపాలు అందించిందని, ఆరోగ్య స్థితి కూడా బావుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీన దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా ఇప్ప గంగకు వెన్నుముక నొప్పి రావడంతో ఎం.ఆర్.ఐ.కు సిఫారసు చేయడం జరిగిందని, స్కానింగ్లో ఆమెకు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లుగా నిర్ధారణ జరిగిందని, మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. మాతా-శిశు కేంద్రంలో అందించిన చికిత్స, వైద్య సేవలలో ఎలాంటి పొరపాటు లేదని గాంధీ ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారని తెలిపారు.

ఈత చెట్లను నరికిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి



**కడెం,జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

గౌడ కులస్తులు నిత్య వృత్తిలో భాగంగా తాటి, ఈత చెట్ల నుండి కల్లును గీసి అమ్ముకుని జీవనం సాగిస్తూ ఉంటారు. అయితే కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో గౌడ కులస్తులు ప్రభుత్వ పథకమైన ఉపాధి హామీ పథకం లో భాగంగా మాసాయిపేట శివారులో సదర్మాట్ కెనాల్ ను అనుకుని ఉన్న స్థలం లో ఈత చెట్లను నాటి పెంచడం జరిగింది. మంగళ వారం రోజున అదే గ్రామానికి చెందిన మామిడిపల్లి రామ గౌడ్ ఈత చెట్లను బ్లేడ్ ట్రాక్టర్ తో తొక్కించి, నరికివేయడం జరిగింది. దీని వలన గౌడ వృత్తిని చేసుకునే మాకు ఉపాధిని కోల్పోయినట్లు అయింది అని, ఈ చర్యకు పాల్పడిన రామ గౌడ్ పై చట్టరిత్య చర్యను తీసుకోవాలని గీత కార్మిక కులస్తులు అయిన మూల సత్యం గౌడ్, బుర్ర గంగాగౌడ్ , ఉత్కం వెంకటేష్ గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, బుర్ర దేవ గౌడ్, నర్స గౌడ్, రాజేష్, భీమన్న, తదితరులు కోరుతున్నారు.

మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాల

# రెండవ ఎంపిక జాబితా విడుదల

**ఆసిఫాబాద్,18 జూన్ ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి సంబంధించిన రెండవ ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి జాబితా ప్రవేశాల తర్వాత వివిధ గ్రూపుల్లో మిగిలిన 81 సీట్లను భర్తీ చేయుటకు రెండవ జాబితా విడుదల చెసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 19 20వ తేదీల్లో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. ఇచ్చిన గడువు లోపు హాజరు కాని విద్యార్థుల సీటు రద్దు చేయబడుతుందని తెలిపారు.

# బదిలీ పై వెళ్తున్న ఎస్పీకి సన్మానం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీగా 30 నెలల పాటు ఇది నిర్వహించిన సురేష్ కుమార్ బాల్నగర్ డిసిపి గా బదిలీ కావడంతో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనను పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గిరిజన ప్రాంతంలో కమ్యూనిటీ పోలీసింగ్ విధానం చేపట్టి ఇక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పలువురు ఆయనను ప్రశంసించారు. జిల్లా పోలీస్ అధికారిగా కాకుండా ప్రజల మంచిగా అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజలు పోలీసులు అనే భేదం లేకుండా సమన్వయం చేస్తూ జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఎస్పిని సన్మానించిన వారిలో జడ్పిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు సురేష్, వేణుగోపాల్, శ్రీనివాస్, ఖలీల్ ,సంతోష్, సతీష్, కుమార్, రాందాస్, మీర్జా తదితరులు ఉన్నారు.

కవ్వాల్ అడవిలో

# అరుదైన ఉభయచర జీవి



**కడెం,జూన్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలో గల కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ లోని దోస్తునగర్ ఈస్ట్ బీట్ అటవీ ప్రాంతంలో అటవీ అధికారులకు అరుదైన ఉభయచర జీవి కనిపించింది అని అటవీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ పెయింటెడ్ ఫ్రాగ్ గా పిలవబడే ఈ అరుదైన కప్ప దట్టమైన అటవీ ప్రాంతంలో తప్ప బయట కనబడదని అటవీ అధికారులు తెలిపారు. ఈ ఫ్రాగ్ ప్రత్యేకం మృదువైన గుండ్రని శరీరం విలక్షణమైన రంగులతో తరచుగా గోధుమ షేడ్స్ నారింజ లేదా పసుపు వంటి ప్రకాశవంతమైన రంగుల ప్యాచ్ లతో ఈ కప్ప ఉంటుందన్నారు. ఈ కప్పలు కీటకాల జనాభాను నియంత్రించడంతో పర్యావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని అటవీ అధికారులు వివరించారు. ఈ కప్ప చిత్రాలను ఫోన్ ద్వారా తీసుకొని అటవీ శాఖ ఉన్నతాధికారులకు పంపినట్లు డిఆర్ఓ ప్రకాష్ మీడియా వివరాలు వెల్లడించారు.

**అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల**

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారాం భట్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జాతీయ ఆరోగ్య మిషన్లో భాగంగా ఉద్యోగానికై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారాం భట్ ఒక ప్రకటనలో తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో జాతీయ ఆరోగ్యమిషన్లో భాగంగా పొరుగుసేవల ప్రాతిపదికన అర్హత గల పోస్టుల నియామకానికి అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని నోటీసు బోర్డులో, అదేవిధంగా వెబ్సైట్ www.asifabad.telangana.gov.in నందు పొందుపరిచినట్లు తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 19 నుండి 25 వరకు సాయంత్రం 5 గంటలలోపు కార్యాలయంలో తగిన ఆధారాలతో సంప్రదించవచ్చునని తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్న

# టాస్క్ ఫోర్స్ అధికారులు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూన్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్, ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం చింతలమానేపల్లి మండలం గూడెం బ్రిడ్జ్ వద్ద టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో తణిఖీలు చేపట్టారు. ఈ తణిఖీలలో మహారాష్ట్ర నుండి కాగజ్నగర్ కు వస్తున్న ఒక మిని అశోక్ లేలాండ్ వాహనమును(TS 02UD6881) తణికి చేయగా అందులో పది ఆవులు ఉన్నాయి. సరైన పత్రాలు లేని కారణంగా అట్టి వాహనాన్ని, పది ఆవులను చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు సీఐ రాణా ప్రతాప్ తెలిపారు.సీఐ రాణా ప్రతాప్ విచారించగా మధ్యప్రదేశ్లోని షెమోల్ గ్రామానికి చెందిన డ్రైవర్ నిరంజన్ శర్మ, క్లీనర్ మదన్ సాకేత్ లను విచారించగా బెజ్జూర్ మండలం కుకుడ గ్రామానికి చెందిన ఇర్ఫాన్ వద్ద తాము పని చేస్తున్నామని అతని సూచనల మేరకే ఈ ఆవులను తరలిస్తున్నట్లు వివరించారు.దీంతో వ్యాన్ ను సీజ్ చేసి, ఇద్దరిని పోలీస్ స్టేషన్లో అప్పగించామని, యజమాని ఇర్ఫాన్ ప్రస్తుతం పరారిలో ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ వెల్లడించారు.ఈ టాస్క్ లో ఎస్ఐ వేంకటేష్, పోలీస్ కానిస్టేబుల్ మధు, రమేష్, సంజీవ్ ఉన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి -జిల్లా పాలనాధికారి రాజర్షి షా.**



**నేరడిగొండ, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోర్టికల్ (బి)మండల ప్రాథమిక పాఠశాల,నేరడిగొండ జడ్పిఎస్ఎస్ స్కూల్ లో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నేరడిగొండలోని జడ్పిఎస్సెస్ స్కూల్ లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి, రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఆన్నారు.సరుకులు, కూరగాయలు,ఆకుకూరలు, పప్పుదినుసులు,తదితర తడి లేకుండా శుభ్రమైన చోట భద్రపరచాలని,వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.విద్యాబోధన విద్యార్థుల ప్రగతి పై దృష్టి కేంద్రీకరించి ప్రతి నెల మూడవ శనివారం పిటిఎం కార్యక్రమాన్ని నిర్వహించాలని, పేరెంట్స్ టీచర్ సమావేశాలలో విద్యార్థుల విద్యా మానసిక సామర్థ్యాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని,పరిసరాలు, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆన్నారు.కోరిటికల్ బి,నేరడిగొండ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించి,బోర్ త్రి ఫేస్ విద్యుత్ కనెక్షన్, టాయిలెట్స్ పాఠశాల గదులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు.విద్యార్థుల మెజర్మెంట్ ( కొలతల)ప్రకారం యూనిఫాం కుట్టాలని,ఈ సందర్భంగా కొరిటికల్ బి మండల ప్రాథమిక పాఠశాల లో ఏకరూప దుస్తుల పంపిణీలో కొలతల ప్రకారం యూనిఫాం కుట్టనందున అసహనం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయురాలు అనిత ని విద్యార్థులకు ఏం బోధిస్తున్నారు,పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా, తదితర వివరాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించడం జరిగిందని,ఎక్కువ సంఖ్యలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వందశాతం అడ్మిషన్లు జరగాలని తెలిపారు.విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది,కోడి గ్రుడ్డు వారానికి ఎన్నిసార్లు ఇస్తున్నారు,టీచర్లు పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మా తహశీల్దార్ సంతోష్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారి,అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్, సీడీపీఓ,ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నియంత్రణపై

# ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 18, సూర్య మేజర్ న్యూస్ :**
నులిపురుగుల నియంత్రణపై జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్. అనితతో కలిసి ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత గోడప్రతులు, కరపత్రాలు, బ్యానర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల నియంత్రణలో భాగంగా ఈ నెల 20వ తేదీన జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో, గ్రామాలలో 1 సం.ల నుండి 19 సం.ల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించాలని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 1 వేయి 143 మంది పిల్లలు ఉన్నారని, ఈ నెల 20వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, ఆ రోజు మాత్రలు అందని వారికి ఈ నెల 27న మాప్ అప్ రౌండ్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసటతో ఉంటారని,శారీరక, మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని, నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలను అందించాలని తెలిపారు. చిన్నపిల్లలకు మాత్రలను పొడిచేసి నీటిలో కలిపి త్రాగించాలని, భోజనం చేసిన అనంతరం ప్రతి మాత్రను చప్పరించి తినే విధంగా చూడాలని తెలిపారు. నులిపురుగుల నుండి రక్షణ కోసం బహిరంగ ప్రదేశాలలో మల, మూత్ర విసర్జన చేయకూడదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,మల విసర్జనకు మరుగుదొడ్లను వినియోగించాలని, భోజనం చేసే ముందు,మరుగుదొడ్డి ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రపర్చుకోవాలని, పండ్లను, కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, ఆహారాన్ని కప్పి ఉంచాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని, పిల్లలను గోర్లను శుభ్రంగా ఉంచుకునేలా చేయాలని తెలిపారు. మాత్ర వేసిన తరువాత పిల్లలో వికారం, స్వల్ప కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం వంటి లక్షణాలు రావచ్చుని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అత్యవసర పరిస్థితులలో సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఉదయం ప్రార్థన సమయంలో ఆల్బెండజోల్ మాత్రలు, నులిపురుగుల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేయాలని, మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఐ.సి.డి.ఎస్. అధికారులు సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆయా మండలాల పరిధిలోని పిల్లలకు మాత్రల పంపిణీతో పాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ, ఐ.కె.పి., విద్య, పంచాయతీ శాఖల అధికారులు, 108 అత్యవసర సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్నపిల్లల వైద్యుల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. ఫయాజ్, డా. నీరజ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఓ. ప్రశాంతి, సబ్-యూనిట్అధికారులు నాందేవ్, సత్యనారాయణ, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా రైతులు విత్తన లభ్యతపై

# ఎలాంటి ఆందోళన చెందవద్దు

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా వ్యవసాయ అధికారి

**ఆదిలాబాద్ టౌన్,18జూన్,సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలలో గల విత్తన డీలర్ల వద్ద 275323 పత్తి విత్తనాల సంచులు అందుబాటులో ఉన్నాయని,వివిధ మండలాలలో విత్తన దుకాణాలలో సంప్రదించి కొనుగోలు చేయవచ్చని సూచించారు. జిల్లా స్థాయి మరియు మండల స్థాయి టాస్కోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఏ విత్తన దుకాణంలోనైనా గరిష్ట అమ్మకపు ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించినచో లేదా పత్తి విత్తనాలు అందుబాటులో ఉండి కూడా ఇవ్వనిచో మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతులకు హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా రైతులకి విత్తనాల కొనుగోలు విషయంలో ఏదైనా సమస్యలు ఎదురైన నకిలీ విత్తనాల ఎంపికలో సలహాలు సూచనలు మరియు మీ ప్రాంతంలో ఎవరైనా నకిలీ విత్తనాల విక్రయంతో సంబంధం కింద తెలుపబడిన హెల్ప్ లైన్ నెంబర్‌ను సంప్రదించగలరని కోరారు. హెల్ప్ లైన్ నెంబర్(8074812429)(9392779149) సంప్రదించాలి అని అన్నారు.

ఇ.పి ఆపరేటర్ ట్రైని, డ్రైవింగ్ టెస్ట్‌ను

# ప్రారంభించిన జిఎం మనోహర్

**మందమర్రి టౌన్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం సింగరేణి ఇంటర్నల్ అభ్యర్థులకు నిర్వహించిన ఇ.పి ఆపరేటర్ ట్రైని, డ్రైవింగ్ ప్రొఫెషియన్సీ టెస్ట్ ను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ మంగళవారం



నిర్వహించిన ఇ.పి ఆపరేటర్ ట్రైని, డ్రైవింగ్ ప్రొఫెషియన్సీ టెస్టులో 187 మందికి గాను 100 మందికి పరీక్ష నిర్వహించడం జరిగిందని, మిగతా 87 మందికి బుధవారం ఉదయం 6 గంటల నుంచి నిర్వహించబడుతుందని తెలిపారు. మంగళవారం నిర్వహించిన పరీక్షలో 100 మందికి గాను 90 మంది హాజరు కాగా, టెస్టులో 46 మంది ఉత్తీర్ణత పొందారని, మిగతా 44 మంది ఉత్తీర్ణత సాధించలేదని,10 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఉత్తీర్ణత పొందిన వారు జూన్ 30 వ తారీఖున కొత్తగూడెంలో నిర్వహించు రాత పరీక్షకు హాజరవుతారని, అలాగే ఇక్కడ ఉత్తీర్ణత పొందిన అందరూ మంచిగా చదివి రాత పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఇ.పి ఆపరేటర్లు కావాలని ఆకాంక్షిస్తూ, నిర్వహించిన టెస్టులో ఉత్తీర్ణులైన అందరిని జిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేట్ డివై పిఎం సంతోష్, డిజిఎం ఐఈడి రాజన్న, కేకే ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, పీఎం ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం సత్య బోస్, ఎస్ఈ వర్క్ షాప్ నాగరాజు నాయక్, ఏఎస్ఓ రవి, అన్ని సంక్షేమ అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ కార్యాలయ సూపరిండెంట్ రాయలింగు, పర్సనల్ సిబ్బంది, వర్క్ షాప్ సిబ్బంది ఎస్&పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్.కిషన్



**మంచిర్యాల,జూన్ 18, సూర్య మేజర్ న్యూస్ :**
విద్యతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్.కిషన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల శ్రీపతినగర్ జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్-మంచిర్యాల సఖి సహకారంతో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ వయోజనులకు చదువుకునేందుకు వయస్సు అడ్డం కాదని, ప్రతి ఒక్కరు చదువుకొని అక్షరాస్యులుగా మారాలని, మహిళలు చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని, విద్యను మధ్యలో ఆపినవారు దూరవిద్యలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేయాలని అన్నారు. కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని పొందుతూ నిరక్షరాస్యులకు విద్య అందించడం అభినందనీయమని అన్నారు. కుట్టు శిక్షణ పొందిన వారికి ఏకరూప దుస్తులు తయారు చేసే అవకాశం కల్పించడం జరిగిందని, తద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి., లయన్స్ క్లబ్-మంచిర్యాల సఖి అధ్యక్షురాలు బండ శాంకరి, శిక్షణ కేంద్రం సమన్వయకర్త ఉప్పులేటి గోపిక, సూపర్వైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షకులు ఉప్పులేటి శారద తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కాంపిటీషన్లో

# అద్భుత ప్రదర్శన చేసిన అయాన్ తాజ్

**బెల్లంపల్లి టౌన్, 18 సూర్య మేజర్ న్యూస్**
మందమర్రిలో జరిగిన తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతి శాఖ,



టాలెంట్ డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీల్లో భాగంగా, బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎండీ. అయాన్ తాజ్ కు వెస్టర్న్ విభాగంలో కాంపిటీషన్లో స్పెషల్ బెస్ట్ ప్రైస్ అనోన్స్ చేసి ప్రముఖులచే బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. అద్భుత ప్రదర్శన చేసిన అయాన్ తాజ్ ను పలువురు డాన్స్ మాస్టర్స్ ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి , కార్యక్రమ నిర్వాహకులు డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన బండి ప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్, జూన్ 18 సూర్య మేజర్ న్యూస్,**
హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో పెద్దపల్లి పార్లమెంటు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బెల్లంపల్లి స్టేట్ ఓబిసి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్. ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీ అన్ని వార్డులకు బడ్జెట్ పెట్టడానికి చర్చించి, అన్ని సమస్యలు ఎమ్మెల్యే కు వివరించామని ఎమ్మెల్యే అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ప్రభాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జూన్18, సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ రకాల భూ సమస్యల కొరకు ధరణి పోర్టల్లో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి. రాములు, హరికృష్ణలతో కలిసి తహశిల్దార్లతో ధరణి పోర్టల్ నిర్వహణ, దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ భూములకు సంబంధించి వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అభ్యర్థులు ధరణి పోర్టల్లో చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్లో భూముల సర్వే నంబర్లు, విస్తీర్ణం, పేర్లు, ఇతర వివరాల మార్పుల సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ముటేషన్ / విరాసత్ / వారసత్వం / పార్టిషన్ కొరకు అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి దరఖాస్తుతో జత చేసిన ధృవపత్రాల వివరాలను భౌతికంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. న్యాయస్థానాలలో కొనసాగుతున్న కేసులకు సంబంధించి వివాదాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాజస్వ మండల అధికారులు, తహశిల్దార్ల పరిధిలో నిర్దేశించిన అధికారాలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, వారి పరిధిలో లేని దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని తెలిపారు. మిస్సింగ్ సర్వే నంబర్ల అంశంపై క్షేత్రస్థాయి అధికారులతో కలిసి భౌతికంగా సమగ్ర పరిశీలన జరిపి నివేదిక రూపొందించాలని, మండల స్థాయి సర్వే రిజిస్టర్లు నిర్వహించాలని తెలిపారు. ధరణి పోర్టల్లో దరఖాస్తుతో జత పరిచిన ప్రతి డాక్యుమెంట్ను పరిశీలించి సమస్యను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేయాలని తెలిపారు. పోర్టల్లో అందిన దరఖాస్తుల పరిష్కారంలో అవసరమైన సిబ్బందిని అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని, ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం ముస్సీ గ్రామానికి చెందిన రాజేశ్వర్ కుమారుడు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోమండలజిల్లా కార్యకర్తలు ఉన్నారు.



## నిర్మల్ లోని శ్రీగిరి క్షేత్రంలో పాలకావడి ఉత్సవం

**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్లోని శ్రీగిరి క్షేత్రంలో మంగళవారం భక్తులు పాలకావడి



కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి పూలతో అలంకరించారు. అనంతరం భక్తులు స్వామివారికి పాల కావడి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

**వాంకిడి, జూన్ 18,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని కెబి నగర్ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కాలనీలోని కుంరం దౌలత్రావు ఇంటి నుంచి పెందుర్ లక్ష్మణ్ ఇంటి



వరకు గల రోడ్డు పాదలతో అధ్వానంగా మారిందని వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే వర్షాలకు మురుగు నీరు ఇంట్లలోకి వచ్చే అవకాశాలు ఉన్నందున మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని. త్రాగు నీటి సమస్య కూడా ఉన్నందున ఇంటింటికి నీటి సరఫరా ప్రారంభించాలని వినతిపత్రం ద్వారా కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దుర్గం సందీప్, మల్కాడె గులాబ్, గుర్నులె మనోహర్, తదితరులు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్‌లు అందించాలి

**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాల స్కీం కొనసాగిస్తున్నటువంటి రవి హైస్కూల్లో విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ లు ఇవ్వాలని బిల్లులు రాలేవని కారణంతో కళాశాల యాజమాన్యం తల్లిదండ్రుల వద్ద డబ్బులు తీసుకోవడం సహించేది లేదని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా డి ఎస్ డబ్ల్యు ఒ అధికారి రాజేశ్వర్ గౌడ్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు రెండు రోజులలో విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ లు ఇవ్వకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్ సురేష్ రాజేశ్వర్ లత గౌతమ్ భూమన్న తదితరులు ఉన్నారు.




## ఎమ్మెల్యే ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన బండి ప్రభాకర్



**బెల్లంపల్లి టౌన్, జూన్ 18 సూర్య మేజర్ న్యూస్,**

హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో పెద్దపల్లి పార్లమెంటు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బెల్లంపల్లి స్టేట్ ఓబిసి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్. ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీ అన్ని వార్డులకు బడ్జెట్ పెట్టడానికి చర్చించి, అన్ని సమస్యలు ఎమ్మెల్యే కు వివరించామని ఎమ్మెల్యే అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ప్రభాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలో ఈనెల 20వ తేదీన గురువారం నిర్వహించే శివాజీ పట్టాభిషేక వేడుకలకు హాజరుకావాలని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి నిర్వాహకులు మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు మెడిసెమ్మె రాజు, సభ్యులు జి .దత్తు, గన్ శ్యామ్ శంకర్ రావ్, కృష్ణం రాజు, శాంతిలాల్ పటేల్, అలివేలు, అశోక్, విలాస్ తదితరులు ఉన్నారు.

విద్యాహక్కు చట్టాను

## పకడ్బందీగా అమలు చేయాలి

**- అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ జిల్లా ఇంచార్జీ.**

**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

విద్యాహక్కు చట్టం 2009 ని పకడ్బందీగా అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ నిర్మల్ జిల్లా ఇంచార్జ్ అడ్వకేట్ జగన్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్ పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లను మూసివేసి చర్యలకు గత పాలకులు స్వీకారం చుట్టారని పేర్కొన్నారు, మార్పు కోసం అధికారంలోకి వచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం 2009 పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ బీసీ దివ్యాంగులకు, పేదలకు ఉచితంగా 25% సీట్లను కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీని, ప్రైవేట్ పాఠశాలలో ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ప్రతి గ్రామంలో పర్యటించి విద్యాహక్కు చట్టం కమిటీలు వేసి భవిష్యత్తులో కచ్చితంగా విద్య హక్కు చట్టం అమలయ్యే విధంగా చూడాలని కోరారు.



# జిల్లాలో నృత్య కళాకారులకు కొదువలేదు

## - అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎండీ పిల్లి రవి

**మందమర్రి టౌన్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్.**







మంచిర్యాల జిల్లాలో నృత్య కళాకారులకు కొదువలేదని అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎండీ పిల్లి రవి అన్నారు. సోమవారం మందమర్రి సిఈఆర్ క్లబ్ లో నృత్య, కళాకారుల అసోసియేషన్, టాలెంట్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు అట్టహాసంగా ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర బాషా, సంస్కృతి శాఖ మన నృత్య, కళాకారుల అసోసియేషన్, టాలెంట్ డాన్స్ అకాడమీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకకు పలు ప్రాంతాల నుంచి నృత్య కళాకారులు పాల్గొని శాస్త్రీయ, జానపద, సినిమా పాటల నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్, అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎండీ పిల్లి రవి పాల్గొని శాస్త్రీయ మెగా ఛాంపియన్ షిప్ పోటీల్లో జగిత్యాల జిల్లా, మంచిర్యాల జిల్లాలకు చెందిన కళాకారులు పోటీపడగా గెలుపొందిన శివాని గ్రూప్ కు ఛాంపియన్ ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నృత్యానికి హద్దులు లేవని, మన సంస్కృతిని పరిరక్షించడంలో నృత్యం కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి వేదికల్లో యువత తమ ప్రతిభను ప్రదర్శించడంతో తగిన అవకాశాలతో పాటు, పాటు వ్యక్తిగత గుర్తింపు పొందుతారని, సినిమా రంగాల్లో సైతం రాణించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ల రమేష్, గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ఉప్పులేటి నరేష్, అడ్లూరి లక్ష్మణ్, రమేష్, వసుధ, అర్చన, వనిత, శివాని తదితరులు, డ్యాన్స్ మాస్టర్లు, వివిధ జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలోనే సకల సౌకర్యాలు



**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ బడిలో సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులంతా సర్కారు బడిలోనే చేరాలని మున్సిపల్ కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జుమ్మె రాత్ పేట్ హైస్కూల్ లో విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ మీడియం బోధనకు ప్రాధాన్యత పెరుగుతుందని విద్యార్థులంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిసి రోడ్లను పర్యవేక్షించాలని అధికారులకు వినతిపత్రం

**కుబీర్,జూన్ 18,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ గ్రామంలో రెండు మూడు నెలల కిందట వేసిన సిసి రోడ్డు చెడిపోయిందని అలాగే కాంట్రాక్టర్లు నాసిరకం సిసి రోడ్డు వేసి చేతులు దులుపుకుంటున్నారని కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాప పండరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రెండు సార్లు సిసి రోడ్డు నాణ్యత పై అధికారులకు విన్నవించానని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి నాసిరకమైన సీసీ రోడ్డును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వీరితోపాటు దొంతుల బాలాజీ ఉన్నారు.

## లక్షెట్టిపేట కేజీబీవీలో నాణ్యమైన విద్య

### - పరిమిత సంఖ్యలో సీట్లు - కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

కస్తూరిభా గాంధీ విద్యాలయంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత గురువారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిమిత సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. వంద శాతం ఉత్తీర్ణతతో విద్యా బోదన చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం సీనియర్ ఇంటర్ లో 976, సంకీర్తన 976, జూనియర్ ఇంటర్‌లో పూజిత 441, రోషిణి 433 మార్కులు సాధించారన్నారు. 6వ తరగతిలో, ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీలో ఖాళీలున్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అప్లై చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9704356395 నంబర్ ను సంప్రదించలన్నారు.

## నిర్మల్ ఆర్టీసి డిపోకు అవార్డుల పంట



**నిర్మల్ జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో డ్యూటీ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన 11 మంది డ్రైవర్ కండక్టర్ లకు రిజినల్ మేనేజర్ శ్రీ సొలొమాన్ ప్రగతి చక్ర అవార్డు మరియు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఆర్టీసీ లో డ్రైవర్ కండక్టర్లు ఎనలేని కృషి చేసి డిపో ను ప్రగతి పతమ్ లో నడుపుచున్నారని వీరి కృషి ని అభినందినచలేక ఉండలేమని మిగితా ఉద్యోగులు వీరిలాగే ఎన్నో అవార్డులు తీసుకొని డిపో ను రాష్ట్రములోనే అగ్ర స్థానములో ఉంచాలని రీజినల్ మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు ప్రణీత్,ప్రవీణ్,పి.వో.జిబ్ల నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి,ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పనా,ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాధ్ అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## కొండాపూర్ చెరువు శిఖం భూములలో అక్రమణల తొలగింపు

**నిర్మల్ ప్రతినిధి జూన్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణం పట్టణంలోని కొండాపూర్ చెరువులోని సర్వే నంబర్ 321 లో మంగళవారం అధికారులు అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేసి కట్టడాలు నిర్మిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం అధికారులు ఆ కట్టడాలను తొలగించిన ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.



## దేశ నిర్మాణంలో విద్య పాత్ర కీలకం

### - డి.ఆర్.డి.ఏ ఎస్.కిషన్

**మందమర్రి టౌన్, జూన్ 18, సూర్య మేజర్ న్యూస్.**

విద్య మానవ, భౌతిక వనరులను మెరుగైన వినియోగానికి మార్గం సుగమం చేస్తుందని, విద్య అనేది దేశానికి కీలకమైన అంశమని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి ఎస్ కిషన్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని జిల్లా వయోజనవిద్య శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి సహకారంతో నిర్వహిస్తున్న వయోజనవిద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అభ్యాసకులను శిక్షకుల కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకుని వారు డిజైన్ చేసి కుట్టిన దుస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మనిషికి గుర్తింపు గౌరవం లభిస్తుందని, మహిళలు చదువుకునేందుకు వయసు అడ్డు కాదని, విద్యను మధ్యలో ఆపేసిన వారు కూడా ఓపెన్ గా టెన్త్, ఇంటర్, డిగ్రీ లు చేసి విద్యను కొనసాగించాలని సూచించారు. వయోజన విద్యను ముందుకు తీసుకెళ్తూ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్తున్న మహిళలను ఆయన అభినందించారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కుట్టు శిక్షణ పొందిన వారికి యునిపామ్స్ కుట్టే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజనవిద్యా శాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్, డి అర్ పి బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం పర్యవేక్షణ అధికారి ఉప్పులేటి నరేష్, శిక్షణ కేంద్రం శిక్షకురాలు ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు దుస్తులు పాఠ్యపుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జూన్ 18 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థలు ఆకస్మిక తనిఖీలు నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ గురుకుల పాఠశాలతో పాటు నిర్మల్ అర్బన్, నిర్మల్ రూరల్, సోన్ మండల కేజీబీవీ లను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రిజిస్టర్లు, హాజరు బుక్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి వారికి అందుతున్న వసతులు,సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు,వారికి పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్‌ను అందజేశారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.